# నీలం మధుకు అండగా ఉంటాం

- తెల్లాపూర్ ముస్లిం సోదరులు
- సేవా గుణాన్ని అలవర్చుకోవాలి
- మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



**టీ మీడియా, ఏప్రిల్ 5, మెదక్ :** పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు అండగా నిలుస్తామని తెల్లాపూర్ ముస్లిం సోదరులు అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పావని రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని కాలనీలోని 200 వందల ముస్లిం కుటుంబాలకు సేమియా,డ్రై ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా కౌన్సిలర్ పావని రవీందర్ లు, ముస్లిం పెద్దలతో కలిసి నీలం మధును ఘనంగా సన్మానించారు. ముందుగా ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు చేయూతను అందించేందుకు ముందుకు వచ్చిన పావని రవీందర్ లను ఈ సందర్భంగా నీలం మధు అభినందించారు. ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటుకు పోటీ చేసే అరుదైన అవకాశాన్ని అధిష్టానం తనకు కల్పించిందన్నారు. ప్రధాని ఇందిరా గాంధీ హయాంలోనే ఈ ప్రాంతంలో బిహెచ్ఎల్ తో పాటు అనేక కంపెనీలు, ఎయిర్ పోర్టు నెలకొల్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించారన్నారు. అందరూ సంఘటితమై తన గెలుపునకు కృషి చేయాలని ముస్లిం సోదరులు, పెద్దలు, పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సరిత శ్రీనివాస్ రెడ్డి, మంజుల, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ సిపి రెడ్డి, జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం రావు, డీసీసీ జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి,అజీమ్, శ్యామ్ రావు,మహేందర్, ఖదీర్, రవిచారి, వాజిద్, రాజశేఖర్, మధు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ టైలర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ గల ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో గురువారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రేమ్ టైలర్ నానమోని మన్యం తన వంతుగా చేస్తున్న సమాజ సేవలో భాగంగా ద్విచక్ర వాహనాలపై వెళుతున్నప్పుడు రోడ్డు ప్రమాదాలలో తరలకు గాయమై మృతి చెందడం పట్ల వారి కుటుంబాలు అనాథలు మారుతున్నారు. అలాంటి ప్రమాదాల నివారణకై తమ వంతు సాయంగా తమ టైలర్ షాపు యందు బట్టలు కుట్టించుకున్న ఇద్దరికీ హెల్మెట్ ప్రధానం చేసి వారిలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం గొప్ప ఆలోచన అన్నారు. అలాగే వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్కు వాడరాదని కాటన్ సంచులను వాడాలంటూ తమ సొంత ఖర్చులతో కాటన్ సంచులను కుట్టించి వివిధ ప్రాంతాలలో మార్కెట్లలోకి వెళ్లి ఇంట్లోకి సరుకులు తెచ్చుకునే ప్రజలకు కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేయడం చాలా మంచి విషయమని టైలర్ నానమోని మన్యాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, కదిరే రాములు, చింతకుంట కుర్మయ్య, పరుశురాం, టైలర్లు బ్రహ్మాజీ, జగదీష్, ఎం.డి నయీమ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- నారా భువనేశ్వరి

**టీ మీడియా, ఏప్రిల్ 5, మహానంది:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. శుక్రవారం నిజం కావాలి కార్యక్రమంలో భాగంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన, నల్లబోతుల చిన్న మద్దిలేటి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి, ఆమె ఓదార్చి భరోసా పత్రాన్ని అందజేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పార్టీకి, చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు విని ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను పరామర్శించేందుకు వస్తున్నానని తెలిపారు. కష్టకాలంలో కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు తులసిరెడ్డి, సత్యనారాయణ చౌదరి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, సర్పంచ్ అస్లాం భాష, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 5, గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సీలారపు పర్వతాలు యాదవ్ శుక్రవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా బిజెపి పార్లమెంటు కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్షను బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంటు కోకన్వీనర్ గుండాబోయిన లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరిని మోసం చేసిందన్నారు. రైతులందరికీ ఎకరాకు 15 వేల రైతు భరోసా ఇస్తామని ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని రుణమాఫీ ఊసలేదన్నారు. వడ్లకు 500 బోనాస్ ప్రకటిస్తామని ఇప్పటివరకు ప్రకటించలేదన్నారు.నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 25000 ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరుస్తుందని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతుబంధు ఇవ్వాలని అదేవిధంగా రైతులకు వేసిన పంటకు సరిపడా నీటి పైన దృష్టి సారించాలని కోరారు. మా పార్టీ గేట్లు తెరిస్తే ఇతర పార్టీలో జాయిన్ అవుతారని ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి పార్టీ గేట్లు మూసేసి రైతులకు వాటర్ ఇచ్చే విధంగా గేట్లు ఎత్తి రైతులందరికీ



సకాలంలో నీటి సరఫరా చేయాలని, భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పక్షాన పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఓబీసీ మోర్చా కోశాధికారి రవి యాదవ్, పెద్దపల్లి అసెంబ్లీ ఆరు మూల్ల పోసం, చెన్నూరు అసెంబ్లీ ప్రభరి క్యాతం వెంకటరమణ, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య,బిజెపి నాయకుడు రాజేశ్వరరావు, సంతోష్, శ్రీకాంత్, సంపత్ రావు, రాజమహేంద్ర, శంకర్, దళిత మోర్చా మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు కమలాకర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నాగరాజు, నరేష్, స్వరూప, కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శిలు, అధిక సంఖ్యలో పాల్గొన్నరు.



## గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 5, గోదావరిఖని:** ఆర్జి1 ఏరియా, 1 ఇంక్లైన్, 2, 2ఏ ఇంక్లైన్, 11 ఇంక్లైన్, ఓసిపి5 గనులలో వివిధ విభాగాలకు చెందిన 138 మంది గైర్హాజర్ ఉద్యోగులకు శుక్రవారం ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం గానీ అవశ్యకత గురించి తెలిపారు. ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి దావఖానలో తగిన వైద్యం చేసుకోవాలని, దానివలన ఉద్యోగం కాపాడుకున్న వారవుతారని సూచించారు. ఉద్యోగులు తప్పకుండా విధులకు హాజరై నిర్దేశిత మాస్టర్లను పూర్తిచేయాలని లేదా ఉద్యోగుల సంబంధించి మూడు సంవత్సరాల గైరాజా మాస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుండి తొలగించబడతారని తెలిపారు. ఉద్యోగులు మరియు ఇతర సమస్యలైన పరిష్కరించడానికి యజమాన్యం తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. రామ్మోహన్ పర్సనల్ ఏజీఎం లక్ష్మినారాయణ, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డీ ఎల్లయ్య, సీఎంఓ ఏఐ జనరల్ సెక్రెటరీ కోల మల్లేష్,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అసిస్టెంట్ జాయింట్ సెక్రెటరీ రంగు శ్రీనివాస్, హెల్త్ అధికారి డాక్టర్ సుమన్, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి, అన్ని గనులు సంక్షేమ అధికారులు, ఫిట్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బారాస యువకులు

- కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డా.జిల్లెల చిన్నారెడ్డి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** పట్టణ కేంద్రానికి చెందిన బారాస యువకులు ఈరోజు ఉదయం డాక్టర్ జి చిన్నారెడ్డి నివాసంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది యువకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం జరిగింది. యువకులకు కండువా కప్పి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడుగు బాను, గొడుగు స్వామి వారి బృందం అబ్దుల్ ఖయ్యూం, సూపర్ శివ, గంధం అంజి, రాజు, నాగరాజు, శివ, లోకేష్, కార్తీక్, మోహన్, వేణు, భాను, సునీల్, సిద్దు, చందు, శంకర్, వెంకటేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పార్టీ కి దేశానికీ ఎన్నో సేవలు చేశారు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, ఐ సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, రాగి వేణు, వేణచారి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, హంస వర్మ, ఎంపిటిసి మన్యం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, మోజార్ల మన్యం, ఎన్ఎస్యుఐ రోహిత్, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అక్షయ్, చరణ్, నరసింహ, జానకి రాములు, రామ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయుని విరమణతో కన్నీటి పర్వతమైన పాఠశాల

- విద్యార్థులు, ఉపాధ్యాయులే కాదు రోదించిన వంట మనిషి నీలమ్మ



**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** ఏ పాఠశాలలో అయినా ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ పొందుతున్నాడు అంటే ఆ పాఠశాలలో పనిచేసే టీచర్లు విద్యార్థులు ఎంతో సంతోషపడేవారు. ఇక నుంచి ఇతని నెత్తి నొప్పి మనకు ఉండదు అని సెలవులు ఇవ్వడు అనే ఉపాధ్యాయులు కోపం తెచ్చుకునేవారు. విద్యార్థులు సార్ కొడుతున్నారని తిట్టుకునేవారు కానీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలమాకుల రంగారెడ్డి జిల్లా పాఠశాలలో ఒక ప్రధాన ఉపాధ్యాయులు పదవి విరమణ పొందుతున్నాడు అంటే ఆ పాఠశాలలో పనిచేసే టీచర్లు విద్యార్థులు వంటమనిషి కన్నీటి పర్వతమయ్యారు. ఆ ప్రధానోపాధ్యాయులే అతీఖ్ అహ్మద్ వారు పదవి విరమణ పొందుతుండడంతో పాఠశాల మొత్తం కన్నీటి పర్వతమయ్యారు. ఎంతో రోదనతో వారి ఈ సందర్భంగా మాట్లాడుతూ అసలు మీరు హెడ్మాస్టర్ గా ఇక్కడికి ఎందుకు వచ్చారు సార్? మీరు పాలమాకులకు వచ్చేదే లేకుండే. అసలు జీవితంలో మీరు పరిచయం అయ్యేదే లేకుండే. సర్ వచ్చిన అతి తక్కువ సమయంలో మీ మంచితనంతో, ఓ అన్నయ్యగా , మా మనసులను దోచిన మీకు, మళ్లీ మీ రిటైర్మెంట్ సందర్భంగా "వీడ్కోలు" పలకాలంటేనే - ఎంతో బాధగా ఉంది, సార్. అంటూ ఉబికి, ఉబికి వస్తున్న కన్నీటితో ఆవేదన పడిన ఉపాధ్యాయులు.సార్ రిటైర్ అయిన తర్వాత మీరు , మళ్లీ పాఠశాలకు రారు. అని తలుచుకుంటేనే తట్టుకోలేకపోతున్నాం. తల్లడిల్లిపోతున్నా%శీ. %ప్లీజ్ సార్ ! ప్లీజ్. కనీసం నెలకు ఒకసారి అయినా వచ్చి మాకు క్లాస్ తీసుకోండి సార్. మీ శిక్షణ మాకు కావాలి. మీ శిష్యరికంలో మేము ఖచ్చితంగా 10 జి.పి.ఏ. సాధిస్తాం సార్!! మీరే మా"స్టార్" సర్! అంటూ ఆందోళనతో , ఆవేదన పడుతున్న విద్యార్థులు."హెడ్మాస్టర్ సార్ ! మీరు బడికి రారని- ఊహించడమే ఎంతో కష్టంగా ఉంది.తలచుకుంటేనే మనసు తల్లడిల్లి పోతుంది. ఇక సార్ రారు.అనే మాటనే, ఊహించలేక పోతున్నాం. భరించలేనంత బాధ గా ఉంది. ప్లీజ్ సార్! మీరు ఉండాలి సార్ ! అంటూ కన్నీటి పర్యంతమైన, వంట మనిషి నీలమ్మ ఆవేదనాభరిత ఉద్వేగం. అయ్యో సార్, మీరు పాలమాకులకు మొన్ననే వచ్చినట్టుంది. నిన్నటి వరకు బడికి ఎంతో సేవ చేశారు. పాడుబడ్డ పాలమాకుల బడిని, గ్రామ దాతలతో, పెయింటింగ్ దాతలు, దంపతులైన సుష్మ రాజ్ భూపాల్ సహాయ సహకారంతో పెయింటింగ్ ఇతర పనులు చేసి, పాఠశాలను పెళ్లి కూతురులా తయారు చేశారు. అప్పుడే రిటైర్మెంట్ అయి వెళుతున్నారా! ఇంత యాక్టివ్ గా పని చేసే మీలాంటి హెడ్మాస్టర్ కు ఇంకొక్క సంవత్సరం సర్వీస్ పెంచినా, మా ఊరికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది సార్! మా పిల్లలు ఇంకా ఎంతో నేర్చుకునేవారు కదా! అంటూ, నిట్టూరుస్తూ తల్లిదండ్రులు, గ్రామస్తులు పడ్డ వేదన వర్ణనాతీతం. ఇక చిట్ట చివరిగా, 31 మార్చి ఆదివారం, మిట్ట మధ్యాహ్నం పాఠశాల ఆవరణం నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా ఉన్నవేళ ం అల్లంత దూరాన నిలబడి, బడికి బై ... బై, చెబుతున్న వేళ.... "హెడ్ మాస్టర్ సార్ ! ఎక్కడో, పాలమూరు నుంచి, పాలమాకుల వచ్చి దీనావస్థలో ఉన్న నన్ను, అనతి కాలంలోనే, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది, అన్ని విధాలా పరిపుష్టి గావించి , నాలో జవసత్వాలు నింపి, "ఇక సెలవు... " అని వెళుతున్న మీకు ధన్యవాదాలు. మీ భవిష్యత్తు జీవితం కూడా రంగులమయం కావాలని ఆశిస్తున్నా... అంతే.!అంటూ మూగ గా, దీవించిన పాఠశాల సరస్వతి దేవి. చివరగా అతీఖ్ అహ్మద్ . మాట్లాడుతూ - ఆఖరుగా ఎన్నెన్నో మధురమైన అనుభూతులను మూటగట్టుకొని, మరెన్నో అవార్డులు , రివార్డులు పొంది.ఎంతో మంది అభిమానుల మనసులలో కాసింత చోటు సంపాదించుకొని మరువలేని ప్రేమానురాగాల మూట కట్టుకుని. 35 ఏళ్ల నా సర్వీస్ మహా ప్రస్థానం లో సహకరించిన వారందరికీ పేరు పేరున మనసు లో ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ జీవిత ప్రదాతలైన తల్లికి, తండ్రికి తోబుట్టువులకు.అల్లాహ్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెల్లించి... "మొదటి ఇన్నింగ్స్" ముగించి, "రెండవ ఇన్నింగ్స్" ప్రారంభానికి, ఒంటరిగా, మౌనమునిలా బరువెక్కిన హృదయంతో.. ఇంటి బాట పట్టిన మాజీ హెడ్మాస్టర్ అతీఖ్ అహ్మద్.

## ప్రధాన ఉపాధ్యాయుడు విరమణతో కన్నీటి పర్వతమైన శునకం

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** రంగారెడ్డి జిల్లా పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన అతీఖ్ అహ్మద్ పదవి విరమణ పొందడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు టీచర్లతో పాటు చివరికి నోరులేని జీవం శునకం కూడా కన్నీటి పర్వతమైనది. అతీఖ్ సార్, ఇక బడికి రారు అని అర్థం అయ్యిందేమో మరి .సార్ మీరు వెళ్లొద్దు బడి విడిచి వెళ్లొద్దు. మీరు వెళితే నేను బ్రతకలేను. ఇక్కడే ఉండండి. ప్లీజ్ సార్ నేను మిమ్మల్ని వెళ్ళనివ్వను, గాక వెళ్ళనివ్వను. అంటూ దారికి అడ్డంగా పడుకొని రోదిస్తూ, కన్నీరు కారుస్తూ, బిక్క మొహం తో, బేలగా దీనంగా ఓ శునకం పడుతున్న మూగ రోదన.ఈ శునక రాజుకు ఓ ప్రత్యేకత ఉంది. ఉదయం బడి గంట కొట్టగానే టైంకు బడికి రావడం, మళ్ళీ బడి గంట కొట్టే వరకు పాఠశాలలో ఉండడం, ఎవరికీ హాని కలిగించకుండా హెడ్మాస్టర్ కుర్చీ ఎదురుగా రక్షణగా వాచ్మెన్ డ్యూటీ చేయడం. హుందాతనం తో, నడుచుకోవడం. ఇదే శునకం నిత్య కృత్యం. ఏది ఏమైనా ప్రధానోపాధ్యాయులు మంచితనానికి వారు చేసిన కార్యక్రమాలు వారి పాఠశాల వార్తలు రాసిన నాకు కూడా కన్నీళ్లు రావడం చాలా బాధగా ఉంది మా టీ మీడియా తరపున మీకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతున్నాము.



## ఘనంగా శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- ఎస్పీ రక్షిత కే మూర్తి




**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కే మూర్తి, బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ శక్తిని ప్రపంచం ముందు వుంచారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని ఎస్పీ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజవత్ వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగభూషణం, కొత్తకోట సిఐ ,ఆత్మకూరు సిఐ, జిల్లా రిజర్వు ఇనిస్పెక్టర్లు శ్రీనివాస్ , అప్పలనాయుడు, ఆర్ఎస్ఐలు బి సి ఆర్ బి ఎస్సై, సిబ్బంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన మంత్రి జూపల్లి

**టీ మీడియా, ఏప్రిల్ 5, చిన్నంబావి:** కొల్లాపూర్ పట్టణానికి చెందిన భీమిశెట్టి భారతి,మల్లికార్జున శెట్టి,దంపతుల ఆహ్వానం మేరకు వాసవి కళ్యాణ మండపం లో జరిగిన పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దిలీప్ కుమార్ శెట్టి,చరిత,లా వివాహ వేడుక కు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, పసుపుల నరసింహ,వంగ రాజశేఖర్ గౌడ్,కల్వరాల నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బుడ్డాను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**టీ మీడియా, ఏప్రిల్ 5, మహానంది:** శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని వేల్పనూర్ లోని తన స్వగృహంలో శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తనకు సహకరించాలని కోరాగా,బిజెపి నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి .బ్రహ్మం, పి.భాస్కర్, శేషు, మధు, నరసింహ, సాయి, తదితరులు పాల్గొన్నారు



## సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బార్‌ని పరామర్శించిన దయానంద్

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి జబ్బార్ ని వారి స్వగృహంలో పరామర్శి%శీ%చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీలో నిరుపేద సామాన్య ప్రజల సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వం ఏదైనా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వ్యక్తి జబ్బార్. ఈ మధ్య కాలంలో అనారోగ్యం కారణంగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం స్వగృహం విచ్చేశారు. వారు మనోధైర్యంతో ఉండాలని చాలా మంది యువ నాయకులకు స్ఫూర్తి మార్గదర్శిగా మళ్ళీ ప్రజల మధ్య కు రావాలని కోరారు.



## మహానందీశ్వరుని సేవలో ప్రముఖులు పూజలు

**టీ మీడియా, ఏప్రిల్ 5, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త పి.రజనీ కుటుంబ సభ్యులతో, కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శ్రీనివాస రావు కుటుంబ సభ్యులతో శుక్రవారం పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్, ఆలయ ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక విధానాలను ఎండ గడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి సూచనతో రైతు సత్యాగ్రహ దీక్షలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న వనపర్తి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, రాజశేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, బీచుపల్లి నాయుడు, జ్ఞానేశ్వర్, సుమిత్రమ్మ , రాధమ్మ, వివిధ మోర్చాల నాయకులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొని రైతులకు తక్షణమే రూపాయలు 200000/ రైతు రుణమాఫీ చేయాలని , కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూపాయలు 500/ ఇవ్వాలని రైతు భరోసాతో ప్రతి రైతుకు రూపాయలు 15000 / ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది .



## గుర్తుతెలియని శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్

- ఆర్థిక సహకారం అందించిన పృథ్వీరాజ్

**టీ మీడియా, ఏప్రిల్ 5, అమీన్పూర్ :** అమీన్పూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్ మరియు గండిగూడెం రింగురోడ్డు సమీపంలో 30 నుంచి 35 సంవత్సరాలు మధ్యలో ఉన్న పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో గమనించినటువంటి ప్రజలు వాసన బాగా రావడంతో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా, అతని గురించి ఎటువంటి సమాచారం అందకపోవడంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆర్థిక సహాయంతో ఎండిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.



## హరిత విప్లవానికి నాంది పలికిన బాబు జగ్జీవన్ రామ్

- బిఆర్ఎస్ ఆధ్వర్యములో జగ్జీవన్ రాము వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బి.అర్. యస్ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. దళిత జాతి ఉద్ధరణ కోసం కొట్లాడిన మహనీయుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అభ్యుదయవాది 50 ఏండ్లు ఉత్తమ పార్లమెంటరీ సభ్యులుగా 30 ఏండ్లు వివిధ శాఖలకు మంత్రిగా పని చేసి అనేక అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, విజయ్ కుమార్, సర్దార్ ఖాన్, పరంజ్యోతి, నందిమల్ల.అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ బండారు.కృష్ణ,కంచె.రవి, నాగన్న యాదవ్, నీలస్వామీ,ఉంగ్లం. తిరుమల్, నాగణమొని నాగమ్మ,స్టార్.రహీమ్,ఈశ్వరాన్న, డ్యానియల్, వెంకటేశ్వర్లు,రామ్ చందర్, శివాగౌడ్,బాబు నాయక్, సీరివాటి. శంకర్, సిరిగిరి మన్యం,ఖాదర్,నిరంజన్,నాయ్యుం, సత్యం గౌడ్,రాజు పాల్గొన్నారు.



## గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఏప్రిల్ 5, చిన్నంబావి:** చిన్నంబావి మండల పరిధి లోని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ రామస్వామి, ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు, అనుచరులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,ఉమ్మడి విపనగండ్ల మాజీ జెడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్,లు హాజరయ్యారు. పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వారి తో పాటు కొప్పునూర్ మాజీ సర్పంచ్ బిచుపల్లి యాదవ్,చిన్నంబావి సర్పంచ్ రంజిత్ కుమార్, పెద్దదగడ సర్పంచ్ సురేందర్ సింగ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తేజా రెడ్డి,బిచ్చన్న,గంగారి శ్రీను, జగదీష్,బాలవెంకట్,తదితరులు, పాల్గొన్నారు.






## అమరుడు పుట్ట నారాయణ వర్ధంతి

**టీ మీడియా, ఏప్రిల్ 5, గోదావరిఖని :** సింగరేణి కార్మికుడు అమరుడు పుట్ట నారాయణ 46వ వర్ధంతి సందర్భంగా అమరుడు పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అమరుని జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సింగరేణిలో విధులు ముగించుకొని,5-4-1978 నాడు దారిన ఇంటికి వస్తుండగా గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్ సూపర్ బజార్ దగ్గర పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరుడై నేటికీ 46 సంవత్సరాలు గడుస్తున్న ఎవరు పట్టించుకో పోవడం, ప్రభుత్వం నాయకులకుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, హైదరాబాదులో రమ్మీజాబిని పోలీసులు బలత్కారం చేసి ఆమె భర్తను చంపిన సంఘటనపై నిరసనలు చేస్తున్న ప్రజలపై పోలీసులు జరిపిన కాల్పులు గోదావరిఖనిలో సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ అమరుడైనాడు,నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటన నేటి ప్రభుత్వానికి 46 ఏళ్ళు ఈ ప్రభుత్వంలోనైనా ఆ కుటుంబానికి న్యాయం జరగాలి. ఈ కార్యక్రమంలో అమరుని సోదరుడు పుట్ట రాజన్న,నర్సింగ్ రావు, రమేష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ మాటున రూ. 1000 కోట్ల ఫ్రాడ్

- చీటర్ టీమ్ లో డాక్టర్లు, రిటైర్డ్ ఐపీఎస్
- హైద్రాబాద్ కేంద్రంగా ధన్వంతరి ఫౌండర్ మోసాలు






**టీ మీడియా, ఏప్రిల్ 5, హైదరాబాద్ బ్యూరో :** ఆయన ఒక సామాన్యుడు. తండ్రికి పీవీ నర్సింహా రావు ప్రధానిగా ఉన్న కాలం లోని పరిచయం అడ్డం పెట్టుకున్నాడు. ధన్వంతరి ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ అని స్థాపించాడు 22 ఏళ్ళు నడిపాడు. ఏకంగా రూ. 1000 కోట్లు నొక్కేసాడు. ఈయన చీటింగ్ టీమ్ లో డాక్టర్ల తో పాటు. రిటైర్డ్ ఐపీస్ కూడా ఉన్నారు. అందరూ కల్సి ఏకంగా ఇండియా తో పాటు 20 దేశాల్లో నెట్ ఏర్పాటు చేసి అధిక వడ్డీ ఆశ చూపి డిపాజిట్ లు వసూలు చేసి మోసం చేసారు. బ్రాహ్మణ సంక్షేమం అంటూ బ్రాహ్మణలకు టోకరా వేసిన ప్రధాన సూత్రదారి పంతంగి కమలాకర్ శర్మ ని సిసిఎస్ పోలీస్ లు అదుపు లోకి తీసుకొని మిగిలిన వారి కోసం వేదుకుతున్నారు. బ్రాహ్మణ స్వచ్ఛంద అని బయటకు చెపుతూ లోన మాత్రం భారీ అక్రమానికి తెరలేపారు. బ్రాంచిల పేరుతో ఏజెంట్ లను ఏర్పాటు చేసి రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండా డిపాజిట్ లు కలెక్ట్ చేశారు. అనుమతి లేని రియల్ వ్యాపారం నిర్వహించడం జరిగింది. ఏకంగా ఆరు రకాల ట్రస్ట్ లు ఒకే హైద్రాబాద్ అడ్రెస్ తో ఏర్పాటు ఏర్పాటు చేశారు. అందులో ఒక్క దానికి కనీసం రిజిస్టర్ లేదు. అడిట్, జి ఎస్టీ లేకుండా, సభ్యుత్వాలు, డొనేషన్ లు, డిపాజి ట్ లు పేరుతో ఇప్పటి వరకు 2.24 లక్షల మంది నుండి వసూళ్లపర్వం చేసారుఅనేది వారి రికార్డుల ద్వారా తెలుస్తోంది. అన్ని కూడా ఎజెంట్ల ద్వారా చేసినవి.

**తప్పిదాలు ఇదిగో..**

**స్వచంద కార్యక్రమం అంటూ రియల్ వ్యాపారం కు వ్యాపార సంస్థ కాదు, డిపాజిట్ లు వసూలకు బ్యాంక్ కాదు..**

- **ట్రస్ట్ లు అనే దానికి రిజిస్ట్రేషన్ లేదు.**
- **లేబర్ లైసెన్సు, జిఎస్టీ లైసెన్స్ కూడా లేదు.**
- **ఆస్పత్రి నిర్వహణకు అనుమతి కూడా లేదు.. ఆస్పత్రి ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చెయ్య లేదు.**
- **సేకరించిన నిధులకు.. ఆదాయ పన్ను మినహాయింపు సర్టిఫికెట్ పొందలేదు**
- **ఆర్థిక సహాయం చేశాను అంటున్నారు కాని లబ్ధిదారుల లిస్టు బహిర్గతం లేదు.**
- **జమ, ఖర్చులకు ఆడిట్ లేదు, రిపోర్ట్ లు లేవు**
- **ఆరు రకాల అనుమతి లేని దొళ్ళ ట్రస్ట్ (సంస్థ )లు సృష్టించి వాటి పేరున దేశ వ్యాప్తంగా, 20దేశాల్లో డొనేషన్ లు వసూలు చేశారు. వీటికి లెక్కలు లేవు.**

**డైరెక్టర్లు వీరే :**

- 2007 లో చనిపోయిన పీవి ఆర్కే ప్రసాద్
- డాక్టర్ లు విదారాల, ఎం విజయ్ కుమార్, మధుసూదన్ జోషి, జి.నర్సింహామాన్ జోషి, ఏ.వెంకట రత్నం, బి. నరసింహ రవి కుమార్, రిటైర్డ్ ఐపిఎస్ ఆర్. ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

(మరికొన్ని వివరాలు మరో కథనం లో )

## నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీమంత్రి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

- జిన్నారం బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో

**టీ మీడియా, ఏప్రిల్ 5, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా జిన్నారం బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ముందుగా శాలువతో సత్కరించి గజ మాలతో వేడుకలు ప్రారంభించారు సునీత లక్ష్మారెడ్డి పై ఉన్న అభిమానంతో అక్షరానికి ఒక కేక్ ఆమె పూర్తి పేరుతో భారీ కేకును స్పెషల్గా చేయించడం జరిగింది తరువాత బర్త్డే బహుమతి అందజేసిన జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి అందజేయడం జరిగింది ఆమె ఫోటో తో తయారు చేసిన షీల్డ్ ను బహుమతిగా అందజేశారు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ సీట్లు కేకులు పంచుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగింది సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా జిన్నారం అంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నా పుట్టినరోజు సందర్భంగా ఇంత భారీ ఎత్తున ఏర్పాటు చేసినందుకు ఎప్పుడు మర్చిపోలేనని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ నీలం మోహన్ శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ గౌడ్ బ్రహ్మేంద్ర గౌడ్ గాండ్ల శ్రీనివాస్ మంద రమేష్ రాఘవేందర్ రెడ్డి అనిల్ రెడ్డి రాజగోని సత్యనారాయణ బాల్రాజ్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.





## గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** అంటరానితనం నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన గొప్ప సంఘసంస్కర్త బాపు జగ్జీవన్ రాం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బాపు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించి ఉప ప్రధానిగా వ్యవహరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని ఆయన పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుబడిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరం సమాజ సమానత్వం కోసం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా, ఏప్రిల్ 5, చిన్నంబావి:** చిన్నంబావి మండలం లోని పెద్ద మారు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2000 - 2001 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనం గా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనం లో చిన్ననాటి మిత్రులు ఒకే వేదిక పై కలుసు కోవడంతో ఎంతో ఆనందం తో మునిగి పోయారు. చిన్న నాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహ బంధం కలకాలం కొనసాగిందామని తీర్మానం చేసుకున్నారు. అనంతరం ఆనాటి విద్యా బోధన చేసిన గురువులను పూల మాలలా తో శాలువా కప్పి ఘనం గా సన్మానించారు. ఈ సందర్భం గా కొప్పునూరు రిటైర్డ్ హెడ్ మాస్టర్ బుజ్జి రెడ్డి, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితం లో ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత చదువుల కొరకు వెళ్లే విద్యార్థిల కు దిశ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. తల్లిదండ్రులు,గురువుల తర్వాత నే సమాజం అని గుర్తు చేశారు. ఆనాడు ఎవరైతే విద్యార్థులు ఉపాధ్యాయులకు అందు బాటులో క్రమ శిక్షణ తో ఉన్నారో వారు ఈ రోజు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఆ రోజుల్లో పాఠశాలకు దూరం గా ఉన్న వారు ఈ రోజు జీవితం లో రక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 2000 - 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది అని అన్నారు. ముందు తరాలకు ఇది ఒక జ్ఞాపకం గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.



## ఉప్పల్ క్రికెట్ స్టేడియానికి పోటెత్తిన అభిమానులు.. స్వల్ప ఉద్రిక్తత

**టీ మీడియా, ఏప్రిల్ 5,హైదరాబాద్:** ఉప్పల్ క్రికెట్ మైదానం పరిసరాల్లో సందడి నెలకొంది. ఐపీఎల్ -17 సీజన్‌లో భాగంగా హైదరాబాద్-చెన్నై మ్యాచ్‌ను వీక్షించేందుకు పెద్దఎత్తున అభిమానులు తరలివస్తున్నారు. రాత్రి 7.30కి మ్యాచ్ ప్రారంభం కానుండగా.. ఇప్పటినుంచే టికెట్లు ఉన్నవారిని తనిఖీ చేసి పోలీసులు లోపలికి అనుమతిస్తున్నారు. మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇదిలాఉండగా.. ఉప్పల్ స్టేడియం గేట్ నెంబర్-4 వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. టికెట్లు ఉన్నా లోపలికి పంపడం లేదని అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బారికేడ్లను తోసేశారు. ఈక్రమంలో పోలీసులకు, క్రికెట్ ప్రేక్షకులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.



## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 5, మహానంది:** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని ఎమ్మార్పీఎస్ నాయకులు మధు అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల అభివృద్ధి కోసం, ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, నాగ నరసింహుడు, శివయ్య , హరికృష్ణ , మహేష్ , హరి, చిన్నారులు పాల్గొన్నారు.



## టీచర్ చందు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి - కొప్పుల ఈశ్వర్

**టీ మీడియా, ఏప్రిల్ 5, ఎండపల్లి :** ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లింగంపల్లి చందు, ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,చందు కుటుంబ సభ్యులని పరామర్శించి చందు చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింహాచలం జగన్,పడిదం నారాయణ, రియాజ్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి జబ్బార్ ని పరామర్శించిన

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి జబ్బార్ ని పరామర్శించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ నివాసంలో వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద సామాన్య ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ ప్రజల పక్షాన ఉన్నటువంటి జబ్బార్ ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణాల వల్లనిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అనంతరం సగృహానికి విచ్చేసిన సందర్భంగా వారిని మనో ధైర్యంతో ఉండాలని మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యాము, జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి విగ్నేశ్వర చారి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

- మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు
- మండ్ల దేవన్న నాయుడు

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లోని తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రకటన ద్వారా విలేకరులకు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన మరో అయిదు గ్యారెంటీలను తుక్కుగూడ భారీ బహిరంగ సభలో విడుదల చేస్తారని అన్నారు పెద్ద ఎత్తున మంది జన సమీకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.





## పలువురికి నివాళులర్పించిన డా. జిల్లెల చిన్నారెడ్డి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసిసి కార్యదర్శి

**టీ మీడియా, ఏప్రిల్ 5, వనపర్తి బ్యూరో :** రేవల్లి మండల పరిధిలోని రేవల్లి ఎర్రన్న, చందాపూర్ గ్రామంలోని బుచ్చారెడ్డి దేవిరెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఏఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సహదేవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.